సాయంత్రం అరయింది. ఆఫీసు నుండి నెమ్మదిగా రూమ్ వేపు నడుస్తున్నాను విశాఖపట్నం వాతావరణం అలవాటయ్యేసరికి సరిగ్గా రెండునెలలు పట్టింది రోజూ పదిగంటలకి ఆఫీసుకి వెళ్ళడం మళ్ళీ సాయంత్రం ఏడుగంటలకి రూమ్‌కి రావడం, అలా ఏవేవో పుస్తకాలు చదవడం- పడుకోవడం తోను గడిచిపోతోంది జీవితం!

ఈ ఒంటరి జీవితం మీద విసుగు పుడ్తోంది.

"నాకు వప్పేస్తుం ఏప్పుడు పెడతావోయ్?" అంటూ ఆఫీసులో అప్పుడే గొడవ ప్రారంభించారు ఈ పెళ్ళయిన వాళ్ళు మహా సుఖపడిపోతున్నట్టూ, పెళ్ళికానివాళ్ళు ఎందుకూ పనికిరాని వాళ్ళైనట్టూ మాట్లాడుతుంటారందరూ బ్రతకడానికి పెళ్ళనేది ఓ క్వాలిఫికేషనా? అది లేకపోతే జీవితానికి 'పరిపూర్ణత' లేదా? లోకంలో పెళ్ళికాని వాళ్ళెంతమంది బతకటంలేదు? పెళ్ళయిన వాళ్ళెంతమంది అశాంతితో జీవించడంలేదు? ఏమిటో యిలాంటివి ఎంత తరచిచూచినా అర్థంకావు. అంతుపట్టవు!

ఇంతలో ద్వారకా బస్‌స్టాండు వచ్చింది. అగి బస్‌కోసం నిల్చున్నాను ఇంతలో అక్కడికెళ్ళాను. వచ్చేపోయే మనుష్యులు వాళ్ళ తీరులు చూస్తుంటే సరదాగా ఉంటుంది. ఈ 'సిటీ లైఫ్' బలేగమ్మత్తుగా ఉంటుంది. అంతా బలే 'స్పీడ్'గా జరిగిపోతూ ఉంటుంది. ఆఖరికి చావులు కూడా బలే స్పీడ్‌గా వచ్చేస్తుంటాయి!

"ప్రసాద్! నువ్వు యిక్కడున్నావా?" అన్న పిలుపుతో వెను తిరిగాను.

ఎదురుగా అరుణ!

ఎంత మారిపోయింది?

పాలిస్టర్ చీర, చీరకు మాచ్ అయిన జాకెట్, దాని రంగుకి సరిపోయిన నెక్లెస్, చేతిలో హేండ్‌బేగ్, కళ్ళకు 'కూల్' గ్లాసెస్- ఓహ్! అడజేనా యీమె?

"ఏమిటలా ఆశ్చర్యంగా చూస్తున్నావ్? నేను అరుణని" అంది మళ్ళా నవ్వుతూ.

"నువ్వు... యిక్కడ... యిలా..." మాటలు తడబడుతున్నాయి నాకు.

"నన్నుచూసి నీకు మతిపోయినట్టుంది" అంది ఈసారి గట్టిగానే నవ్వుతూ. అప్పటికే చుట్టూ ఉన్న జనం మావేపు వింతగా చూస్తున్నారు.

"ఔను. నాకు తెలిసిన అరుణ యింత కాన్ఫిడెంట్‌గా ఏప్పుడూ లేదు. ఈ రూపంలో నిన్ను చూసిన నాకు నిజంగానే మతిపోయింది" అన్నాను.

"పద అలా నడుస్తూ మాట్లాడుకుందాం" అంది.

ఇద్దరం అలా 'ఆసీలుమెట్ట' వైపు నడక ప్రారంభించాం.

"ఊం ఇప్పుడు చెప్పు. ఏమిటి సంగతి? ఇక్కడికెప్పుడొచ్చావ్? ఏంచేస్తున్నావ్? ఐవాంట్ డిటైల్డ్ ఇన్‌ఫర్మేషన్ అబౌట్ యూ" అన్నాను నడుస్తూనే ఆమె ముఖంలోకి చూస్తూ.

"నేను 'అలహాబాద్ బ్యాంక్'లో క్లర్కుగా, పని చేస్తున్నాను. మొన్నటివరకూ 'కాశీబుగ్గ' బ్రాంచిలో పని చేశాను. ఈ మధ్యనే యిక్కడికి ట్రాన్సఫర్ అయింది. వారం రోజులయింది విశాఖపట్నం వచ్చి. ముచ్చటగా మూడు రోజుల్లో చెప్పాలంటే ఇదీ నాగురించి చాలా? ఇంకా ఏమయినా వివరాలు కావాలా?" అంది నాటక ఫక్కీలో.

"నువ్వేం మారలేదు. అదే చిలిపితనం, అదే ధోరణి" అన్నాన్నేను నవ్వుతూ.

"ఇహ నీ గురించి...?" అడిగింది

"ఏముంది? మామూలే. తాలూకాఫీసులో గుమాస్తాని."

"అయితే ఇద్దరం గుమాస్తాలమయ్యామన్నమాట."

మీరు గుమాస్తాలైనా బ్యాంక్‌లో ఉద్యోగం అంటే అదోరకం 'చార్మ్.'


"అలాంటి చార్మ్ లేద్దూ, మా బాధలు మాకుంటాయి. అన్నట్టు నువ్వు బియ్యస్సీ తరువాత 'మెడిసిన్‌కి' వెళ్ళలేదా?" అంది హఠాత్తుగా 'టాపిక్' మార్చి.

"మనం అనుకొన్నవన్నీ అయిపోతే జీవితంలో 'థ్రిల్' ఉండదుగా. అందువేత ఈ ఉద్యోగానికొచ్చేసి, ఆ ఉద్దేశానికి గుడ్‌బై కొట్టేశాను" అన్నాన్నేను ఎంత 'కంట్రోల్' చేసుకున్నా నా గొంతులో బాధ ధ్వనించింది.

"తాతయ్యగారెలా ఉన్నారు?" అడిగింది.

"చనిపోయారు. మూడు సంవత్సరాలయింది."

"అరెరె. నాకు తెలీదే. మొన్న లక్ష్మి కనిపించింది. అదే మన క్లాస్‌మేట్ ఈ విషయమే చెప్పలేదు ఎంత సరదాగా మాట్లాడేవారు తాతయ్యగారు" అంది బాధగా అరుణ.



''అందుకే నేను చదువు ఆపెయ్యవలసి వచ్చింది'' అన్నాన్నేను.

అలా కబుర్లు చెప్పుకుంటూ చాలా దూరం నడిచాం

''ఇంతకీ ఎక్కడికి వెళ్లాలి నువ్వు ?'' అడిగాను

''వాల్తేరు అప్ లాండ్స్ అక్కడ మా పిన్నిగారున్నారు వాళ్లింట్లోనే ఉంటున్నాను ప్రస్తుతానికి'' అంది అరుణ

ఇంతలో 'సిరిపురం జంక్షన్' వచ్చింది అప్పుడే నెంబర్ వన్ బస్ అటువేపు వస్తోంది

''మరి వెళ్తాను ప్రసాద్ నువ్వు తీరిక చూసుకొని మా బ్యాంక్‌కి రా సాయంత్ర మయితే అక్కడనుండి అలా బీచ్‌కి వెళ్లి సావకాశంగా మాట్లాడుకుందాం'' అనేసి, బస్ ఆపి ఎక్కి వెళ్లిపోయింది అరుణ

ఓ మెరుపు మెరిసి మాయమయినట్లయింది నాకు! నిర్జీవంగా, నిరాశగా బ్రతుకుతున్న నాకు అరుణ మళ్లీ నాకిలా కలవడం కొంత 'రిలీఫ్' యిచ్చింది నేను బియ్యస్సీ చదివే రోజుల్లో అరుణతో చాలా 'క్లోజ్'గా ఉండేవాణ్ణి చిన్నప్పుడు తల్లిదండ్రులకు దూరమయినవాణ్ణి కాబట్టి తాతయ్యగారు చాల ముద్దుగా పెంచారు నన్ను డాక్టర్ని చేద్దామని కలలు కంటూండేవారు తాతయ్య నేను కూడా 'బియ్యస్సీ' అయిన వెంటనే మెడిసిన్'కి వెళ్లాలని అనుకున్నాను అరుణ రోజూ మా యింటికి వచ్చేది తాతయ్య గారంటే ఎంతో అభిమానం ఆమెకు ఆయన కూడా నేను అరుణను చేసుకుంటే బావుణ్ణన్న అభిప్రాయంతో ఉండేవారు ఆమెకూ, మాకూ దూరపు బంధుత్వం కూడా ఉంది కాని నేనుమాత్రం అరుణను భార్యగా ఊహించలేకపోయాను కారణం, అపుడు నాలో నిద్రాణమై ఉన్న అహంభావం!

ఒక డాక్టరుని పెళ్లి చేసుకోవడానికి మరో డాక్టరు మాత్రమే అర్హురాలన్న అభిప్రాయంతో ఉండేవాణ్ణి అందుకు అరుణని అలక్ష్యం చేశాను తీరా, ఓ రోజు ఆమె తన అభిప్రాయాన్ని వెలిబుచ్చినప్పుడు నేను చెప్పిన సమాధానం నాకు బాగా గుర్తు

''స్నేహాన్ని స్వార్థం కోసం ఉపయోగించుకోవడం చాలా పొరపాటు అరుణా మనిద్దరికీ పరిచయం ఉన్నంత మాత్రాన భార్యాభర్తలు కావాలని ఉందా ఓ మామూలు స్నేహితుడిగా నన్ను చూడలేవా నన్ను అలా గౌరవించలేవా ?'' సూటిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాన్నేను ఆమె ఏమీ మాట్లాడలేదు చిన్నగా, సన్నగా నవ్వింది ఆ నవ్వులోని బాధ, నిరాశ మాత్రం నన్ను దహించివేశాయి ఆ క్షణంలో ఆ తరువాత వాళ్ల నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ కావడంతో ఆ ఊరునుండి వెళ్లిపోయింది అరుణ అలాంటి అరుణ మళ్లీ యిప్పుడు, యిక్కడ, యిలా తారసపడడం చాలా ఆశ్చర్యంగా ఉంది నాకు!

అరెరె! మళ్లీ ఎంతో దూరం నడిచి వచ్చేశాను జగదంబా జంక్షన్ వచ్చేసింది అప్పుడు అప్‌లాండ్స్‌నుండి తిరిగివచ్చిన నంబర్ వన్ బస్ వచ్చి ఆగింది ఈ బస్‌లోనే యిందాక అరుణ ఎక్కి వెళ్లింది వెంటనే అందులోకి ఎక్కి కొత్త రోడ్ జంక్షన్‌లో దిగి, హోటల్‌కి వెళ్లి భోంచేసి రూమ్‌కొచ్చి పడుకున్నాను

ఆ మర్నాడు నేను అరుణ దగ్గరికి వెళ్లాను సాయంత్రం ఐదు గంటలకి నన్ను చూసి బయటకు వచ్చేసింది ఇద్దరం 'కొచ్చిన్ కేఫ్'లో కాఫీ తాగి బస్‌లో బీచ్ కెళ్ళాం అక్కడ ఎంతోసేపు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం ఆమె మునుపటిలా, ఎంతో ఆప్యాయంగా, సరదాగా మాట్లాడింది ఆ రోజు రాత్రంతా నాకు నిద్దరపట్టలేదు ఏదో గుండెల్లో కలకలం! ఏదో ఆశ! మనసంతా తియ్యని ఊహలతో నిండిపోయింది

అలా ఆమెతో ఎన్నో సాయంత్రాలు గడిచిపోయాయి! మునుపటి సరదాలు, నవ్వులు మళ్లీ యధాప్రకారం మా యిద్దరిలో చోటు చేసుకున్నాయి

ఇప్పుడు మేం యిద్దరం మునుపటికంటే దగ్గరయ్యాం ఓ రోజు బీచ్‌లో యిద్దరం కూర్చుని ఉన్నాం నేను అరుణ చేతిలోని గాజుని నెమ్మదిగా అటూ యిటూ తిప్పుతూ మాట్లాడుతున్నాను

''అరుణా! నీతో ఓ విషయం చెప్పాలి వింటావా ?''

''మూడు నెలలబట్టీ ఎన్నో చెప్తున్నావ్ నేను వినడంలేదనా నీ ఉద్దేశ్యం ?'' అంది నవ్వుతూ

''నవ్వులాటకాదు నేను చాలా సీరియస్‌గా మాట్లాడుతున్నాను ఇప్పుడు నేను చెప్పబోయేది మనిద్దరి జీవితాలకి సంబంధించినది''

''ఊఁ అయితే చెప్పు'' అంది నా చేతిలో నలుగుతున్న ఆమె చేతిని నెమ్మదిగా లాక్కుంటూ

''నేను నిన్ను పెళ్లి చేసుకోవాలను కుంటున్నాను, నీ కభ్యంతరం లేకపోతే నీ ఉద్దేశ్యం నాకు కావాలి'' అడిగాను ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ

చివాల్న నా కళ్ళలోకి చూసింది! అలా ఓ ఐదు నిముషాలు తల తిప్పలేదామె


''స్నేహాన్ని స్వార్థం కోసం వాడుకోనడం తప్పుకాదూ, ప్రసాద్ నన్ను నీ భార్యగా కాక ఓ స్నేహితురాలిగా చూడలేవా'' అంది ఆఖరి వాక్యం వత్తిపలుకుతూ

ఛెళ్ళున కొరడాతో కొట్టినట్లయింది నాకు!

''అప్పుడు నేనన్న మాటలు తిరిగి నా కప్పగించావా అరుణా'' అన్నాను

'ఆ ఉద్దేశ్యం నాకు లేదు ప్రసాద్

'యమగోల' ఆధారంగా తమిళంలో తీస్తున్న చిత్రంలో నిర్మాత కృష్ణవేణి, అనూరాధాదేవి, శివాజీ గణేశన్, శ్రీప్రియ, యోగానంద్, రామస్వామి.



# ఆంధ్రసచిత్రవారపత్రిక

## రచయితలకు గమనికలు

★ ఆంధ్ర పత్రిక వారపత్రికకు కథలూ ఇతర రచనలు పంపదలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర పత్రిక వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివర కూడా స్పష్టంగా వ్రాయాలి— హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తప్ప పంపబడ్డ వీటి పరిశీలనకు కూడా మునువారు వీడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం

★ కథలుగానీ, ఇతర రచనలుగానీ త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై విచారం కోసం ఎదురుచూడడం మంచిది. రచనం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కానీ—తప్పని పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, విషయంగా వ్రాయండే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసే కార్టూన్ల కవర్ పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరం. ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి నా తరఫున అందరికీ; అవి పద్మ "ప్రతు"లు— కాల క్రమంలో వాటి పరిలోపికాలను సంపాదము కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

## స్వాతి చినుకు

నీ మనసు బాధపెట్టాలని నా కెప్పుడూ లేదు. కాని నువ్విలా అడుగుతావని అనుకో లేదు. కాని యింత దూరం వచ్చింది కాబట్టి చెప్తున్నాను. నేను త్వరలోనే మా బ్యాంక్ మానేజర్‌ని పెళ్లి చేసుకో బోతున్నాను. జీవితంలో అవకాశాలు చాలా అరుదుగా వస్తాయి ప్రసాద్. కాని వాటిని కొందరు అదృష్టవంతులే సద్వినియోగ పరచుకుంటారు నీలాంటివారు వాటిని వదులుకుని తరువాత విలపిస్తారు. అంతే!'' అంది ఆవేశంగా!

నిజమేననిపించింది నాకు! అపుడు అహంభావంతో అరుణని కాలదన్నుకున్నం దుకు నాకీ శిక్ష సరైనదే అన్పించింది మనసంతా ఏదో బరువుగా, దిగులుగా అయిపోయింది. మౌనంగా యిద్దరం అలా చాలాసేపు కూర్చున్నాం. టైం చూస్తే తొమ్మిదయింది.

''ఇహ లేద్దామా'' అన్నాను నేను లేస్తూ

అరుణ కూడా లేచింది. రోజూ అరుణ చేయి అందుకుని ఆమెని లేవనెత్తడం అలవాటు. కాని ఈ రోజెందుకో అలా చేయాలన్పించలేదు. ఆమె పెళ్లి గురించి చెప్పిన తరువాత 'పరాయి సొమ్ము' అనే భావం నాలో నాటుకుపోయింది!

ఇద్దరం బస్‌స్టాప్ దగ్గరికి నడిచేవెళ్ళాం. ఏవో ఊహలు నన్ను చుట్టుముడుతున్నాయి. నేను ఈ మూడు నెలలుగా కన్న కలలు ఈనాటితో కరగిపోయాయి! మళ్లీ మామూలే! ఈ ఒంటరి జీవితం మళ్లీ ప్రారంభం!

''ఊఁ. మాట్లాడవేం'' అంది అరుణ.

''ఏం మాట్లాడను'' అన్నాన్నేను.

''బస్ యింకా ఎంతసేపటిలో వస్తుందో.''

''టైమయింది. వస్తూ ఉండాలి.''

ఇంతలో నెంబర్ టెన్ వచ్చింది. ఆమె బస్ ఎక్కింది.

''గుడ్ నైట్'' అంది బస్‌లోంచే.

''గుడ్‌బై'' అన్నాన్నేను చేయి ఊపుతూ.

నెమ్మదిగా నేనుకూడా కాళ్లీడ్చుకుంటూ రూమ్‌వేపు నడిచాను. ఆ తరువాత నాలుగు రోజులు అరుణని కలుసుకోలేదు. ఆమెని కలవని రోజులు ఏదో వెలితిగా అన్పించ సాగాయి. ఆమె లేని నా జీవితం 'శూన్యం'

# ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

ని డి ఆర్ ప్ర సా ద బాబు

లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అన్నాడొక కవి. అది అందరికి పరిమితం కాదంటాను మీరేమంటారు.

అందరికీ పరిమితం? ఏమిటి నా ముఖం అంటాను ! !

గోరింటాకు మీ నవల ఆధారంగా నిర్మితమని విన్నాము. అప్పుడు మురారిగారు మీకేం ముట్ట చెప్పారో తెలుసుకోవచ్చా ?

చూడండి ధర్మారావుగారూ, చదువుకోగానే సరికాదు. సంస్కారం కూడా కావాలి అంటారు— ఇందుకే. ఇలాంటి ప్రశ్నలు నిరక్షరాశ్యులు ఏమీ తెలియనివాళ్లే అడగరే— మీరెలా అడుగుతున్నారు. పోనీ— ఇంత యిచ్చారంటే సంతోషిస్తారా ? ఏమీ ఇవ్వలేదంటే విచారిస్తారా ? ఆర్చేవారూ తీర్చేవారూ కానప్పుడు ఇలాంటివి అడగకూడదు. వయస్సు ముదిరినా ఫరవాలేదు. నేర్చుకోండి.

ఎస్ పి కొ ర్న్యా

కొందరు దేవుడు లేడంటారు. ఎందుకని ?

ఏ బస్సులోనూ ఎప్పుడూ ఎదురుపడలేదో, పిలిచినప్పుడు కట్టుకున్న పెళ్లాంలాగా టక్కున పల్కలేదో...కారణాలు ఏమని చెప్పకలం?

సి. పి ఆర్ తాడిపత్రి

అందం, మంచి మనస్సు ఉన్న భార్యవుండీ మగవాడునేరే స్త్రీలతో సంబంధం పెట్టుకుంటారు కారణం.

స్వంత భార్యలతో చొకబారుగా ప్రవర్తించలేరుకదా. బహుశా అందుచేతనేమో మొన్నీ మధ్య నో సినిమాలో నొ హీరోగారు అద్భుతమైన ఉవాచ నొకదాన్ని పారేశారు. కట్టుకున్న పెళ్లాం కంచం లాంటిది కడిగి దాచుకుంటాం పరాయి స్త్రీలు అరిటాకుల్లాంటి వాళ్లు— తిని అవతల పారేస్తాంగాని దాచుకుంటామా ! అని.

జి ఎ౦ డబ్ల్యు. ... గూ...

న్యాయం— అన్యాయం తీర్పిదిద్దేది ఎవరు?

మానవుల చేతలు!

...ర్ ఆర్ ఆర్ ...

ప్రేమ ఏ...సిస్తు... కర్ద్దీ ద్వేషం పెంచుకునే వారి ఏ... ?

అలా జరగదు ప్రేమ హెచ్చిన కర్ద్దీ ద్వేషం తరుగుతూ పోతుంది.

టి ఎస్ ఆర్ - నం...గర్

మనిషికి డబ్బుకి తేడా ఏమిటి?

జీవంసార్ మనిషి సజీవి, డబ్బుకాదు!

ఎస్ జి. ని కె ... కు...

నేను చివరిదాన్ని. నన్నెవరూ ప్రేమగా చూడరు. చివరికి మా అమ్మ కూడ. నాకెప్పుడూ చచ్చిపోవాలని వుంటుంది.

తప్పు కరుణా, జీవితం చాలా విలువైనది అందరూ నిన్ను సరిగా చూడడం లేదన్న వూహ పోవాలంటే— ఏంచెయ్యాలో తెలుసా ? ఒక్కసారి ప్రశాంతంగా కూర్చుని నువ్వు అందరినీ ఎలా చూస్తున్నావో ఆలోచించుకో. మనం ప్రేమాదరణలు ప్రదర్శించకుండా, ఎదుటివాళ్ళు ప్రదర్శించడం లేదనుకోవడం స్వార్థం కాదా? సంసార బాధ్యతలలో తనమునకలైపోయి— తననే మరిచిపోతుంది తల్లి ఆమెమీద కక్ష పూనడం అర్థంలేనిమాట 'అమ్మా నువ్వు నాకు కావాల'నిఅననిపిల్లకితల్లి దూరంకాదుకాని లోపల్లోపలే కుమిలిపోతుంది— నన్నెందుకిది యింత దూరం చేస్తుంది అని. అంచేత ఆలోచించు

సి హెచ్ ఎస్ – ...గొల

నిజంచెప్తే నమ్మరు. అబద్దం చెప్తే నమ్ముతారు ఈ లోకంలో నిజానికి విలువలేదా?

ఉంది. కాని అబద్దానికున్నంత లేదేమో అనిపిస్తుంది.

కె ... గ - రూ...

నేనొకఅందాలరాణిని ప్రేమించా. కాని కొన్నికారణాల వల్ల దూరం అయ్యాము. మన సినిమాల్లో లాగా మళ్లీ మేం కలిసేది వుందా?

ఏమో చెప్పలేం రావుగారూ, ప్రజలు ట్రాజెడీ వైపు మొగ్గు చూపితే —ఎడబాటే సుఖాంతం అయే ప్రమాదం లేకపోలేదు

కె కె ...దో...

ఎన్.టి.ఆర్. నటించిన చిత్రాలలో ఎక్కువ కేంద్రాలలో నూరురోజులు ఆడిన చిత్రమేది? తెలుగు ఫిల్ములో ఎక్కువ డబ్బులు వసూలు చేసిన చిత్రమేది?

మొదటిది అభిమాన సంఘాలవారికీ, రెండోది— యిచ్చినవాళ్లకీ, పుచ్చుకున్న వాళ్లకీ, చెప్పింది — ఇన్కమ్‌టాక్స్ వారికే తెలుస్తుంది!

కె ... కొ...

భార్యాభర్తల కలహాలు ఎందుకొస్తాయి?

ఒకరిభాష ఒకరికి అర్థంకాక! అర్థం చేసుకుందుకు —ఏ ఒక్కరూ ప్రయత్నించక.

... ఆర్ ... - బొబ్బిలి

ఆడవారిగా పుట్టి మగవారి ప్రశ్నలకు ఛాలెంజిగా సమాధానాలు ఇస్తున్నారు. మగవాడిగా పుడితే దేనిపై ఛాలెంజి చేస్తారు?

మగవారి మీదే! అయినా ఐతే గియితే— అయితం పూడి వుద్యోగంలా ఇదేం గొడవ?

... కె ఎస్ — చీరాల

మన ఆర్.టి.సి, ప్రయివేటు బస్సులలో స్త్రీలకు సీట్లు కేటాయిస్తారు కదా? దీని ఆంతర్యం ఏమి?

ఏముందీ, బుద్ధిబలమే గాని భుజబలం స్వల్పంగా వుండే ఆడవారికి సౌకర్యంగా వుంటుందని

... పి — గుంటూరు

ఆడది సంఘంలో యిప్పటికీ స్వతంత్రించి ఏపనీ చేయలేదు అని, మరి ప్రపంచంలో ఎవరికైనా ఆడది బానిస అనే అంటాను.

స్వీయానుభవాన్ని బట్టి అంచనా వేస్తే ఇలాగే వుంటుంది చిట్టితల్లీ— కామెర్లవాడికి లోకం అంతా పచ్చగా కన్పించినట్లే ఇదీను!! ●

---

అన్పించింది. ఈ 'షాక్' నుండి తట్టుకోలేకపోతున్నాను. ఆఫీసులో ఏ పేపర్ తీసినా అరుణ ముఖమే కన్పించసాగింది.

''సార్. మీ కుత్తరం వచ్చింది'' అన్న పోస్ట్‌మేన్ మాటలతో ఈ ప్రపంచంలోకి వచ్చాను కవరు అందుకుని, చింపి చూస్తే అరుణ దగ్గర్నుంచి వచ్చింది ! కొట్టుకుంటున్న గుండెలతో చదవడం మొదలు పెట్టాను.

డియర్ ప్రసాద్,

అంత ఆత్రంగా, ఆవురుమంటూ చదవకు. కాస్త నెమ్మదిగా, నిదానంగా చదువు. మొన్న బీచ్‌లో నా మాటలకి యింత బెంబేలు పడిపోతే ఎలా చెప్పు? ఇంత బేలతనం ఉండకూడదు మగవాడికి !

నేనా మాటలు ఊరికే అన్నాను నేను మా మానేజర్ని ప్రేమించడం, పెళ్లి చేసుకోవడం అంతా వట్టిదే. నిన్నో ఆట పట్టించాలని అలా అన్నాను. ఆడది జీవితంలో ఒకేసారి ప్రేమిస్తుంది. నా జీవితంలో నేను ఆరాధిస్తున్నది నీ ఒక్కడినే !

నాలుగేళ్ల క్రితం నన్ను పెళ్లి చేసుకోమని నేను అడిగినప్పుడు నన్ను కాదన్నావ్ ! ఇప్పుడు నేను నిన్ను కాదంటే యీ నాలుగు రోజుల్లోనే యింత దిగులుపడ్తున్నావ్ ! ఈ నాలుగేళ్లుగా నేనెంత మనఃక్షోభపడి ఉంటానో నువ్వూహించావా ?

ముత్యపుచిప్పలో పడిన ప్రతీ చినుకూ ముత్యం అయిపోదు. ఆ అదృష్టం ఒక్క 'స్వాతి చినుకు'కే దక్కుతుంది! అలాగే మన జీవితంలో ప్రతి అవకాశం ఫలించదు! దేనికయినా సమయం, సందర్భం కలిసి రావాలి.

సరే, ఈ నాలుగు రోజులూ నిన్ను బాధ పెట్టినందుకు క్షమించు. సాయంత్రం ఆరు గంటలకి రామకృష్ణా బీచ్‌లో నీకోసం ఎదురుచూస్తుంటాను. అన్నీ వివరంగా మాట్లాడుకుందాం. మరి ఉంటాను.

నీకోసం ఎదురుచూస్తూ, నీ,

అరుణ.